
Accelerate

safe zindagi

raho sexy & healthy

# Prep గురించి తరచుగా అడిగే ప్రశ్నలు




USAID FROM THE AMERICAN PEOPLE
PEPFAR
NACO National AIDS Control Organisation India's Voice against AIDS Ministry of Health & Family Welfare, Government of India www.naco.gov.in
Accelerate
JOHNS HOPKINS SCHOOL of MEDICINE
Y.R.G.CARE
THE FENWAY INSTITUTE
blue lotus
safe zindagi raho sexy & healthy

# తరచుగా అడుగు ప్రశ్నలు

| విషయాంశము | ప్రశ్న | జవాబులు |
|---|---|---|
| PrEP గురించి తెలుసుకోండి | PrEP అంటే ఏమిటి? | ఒకవేళ సరిగ్గా తీసుకున్నట్లయితే, సెక్స్ ద్వారా హెచ్ఐవి పొందే ముప్పును PrEP దాదాపుగా 90% పైగా తగ్గిస్తుంది. |
| | | ఋత్తుమందులు ఎక్కించుకోవడం కొరకు, హెచ్ఐవి పొందే ముప్పును PrEP దాదాపుగా 70% పైగా తగ్గిస్తుందని అధ్యయనాలు చూపుతున్నాయి. |
| | | క్రమం తప్పకుండా తీసుకున్నప్పుడు, హెచ్ఐవి పై PrEP అధిక స్థాయి రక్షణను ఇవ్వగలుగుతుంది |
| | | అయినా సిఫిలిస్ మరియు గనేరియా వంటి ఇతర సుఖవ్యాధులపై రక్షణ కొరకు కండోములు ఉపయోగిస్తూనే ఉండడం ముఖ్యం. |
| | | PrEP గర్భధారణను నిరోధించదు |
| | | గుద శృంగారం కొరకు రక్షణ ఇవ్వడానికి ముందు ప్రతిరోజూ PrEP ని 7 రోజుల పాటు తీసుకోవాల్సి ఉంటుంది, మరియు యోని శృంగారం మరియు ఇంజెక్షన్ మత్తుమందు వాడకానికి రక్షణ ఇవ్వడానికి ముందు ప్రతిరోజూ 21 రోజుల పాటు తీసుకోవాల్సి ఉంటుంది. |
| | PrEP ఎలా పని చేస్తుంది? | మీ శరీరము లోపల హెచ్ఐవి ద్విగుణీకృతం చెందకుండా ఆపడం ద్వారా హెచ్ఐవి ఇన్ఫెక్షన్ నిరోధించడానికి PrEP సహాయపడుతుంది. |
| | PrEP ని ఎవరు తీసుకుంటూ ఉండాలి? | మీరు హెచ్ఐవి పట్ల ముప్పుతో ఉండవచ్చు మరియు ఒకవేళ మీరు ఈ క్రింది పరిస్థితిలో ఉంటే PrEP తీసుకోవడం చేయవచ్చు: |
| | | A: గత 6 నెలల కాలములో మీరు యోని లేదా గుద శృంగారములో పాల్గొని ఉంటే మరియు:<br>• ఒకరికి మించిన సెక్స్ భాగస్వాములు ఉంటే<br>• ఎల్లప్పుడూ కాండోములు వాడకుండా ఉంటే<br>• హెచ్ఐవి తో జీవిస్తున్న సెక్స్ భాగస్వామి ఉంటే (తెలియని లేదా కనిపెట్టదగిన వైరల్ లోడ్ తో)<br>• గత 6 నెలల కాలములో లైంగికంగా వ్యాపించే ఒక వ్యాధితో వ్యాధినిర్ధారణ చేయబడి ఉంటే<br>• గత సంవత్సరములో ప్రొఫైలాక్సిస్ కు గుర్తై తదనంతర (PrEP) తీసుకుని ఉంటే<br>• ఒక హెచ్ఐవి పాజిటివ్ భాగస్వామితో గర్భవతి కావాలని అనుకుంటూ ఉంటే |
| | | B: మీరు మత్తుమందులు ఎక్కించుకునే ఒక వ్యక్తి (PWID) అయి ఉంటే, మరియు:<br>• హెచ్ఐవి తో జీవిస్తున్న ఒక ఇంజెక్షన్ భాగస్వామిని కలిగి ఉంటే<br>• మత్తుమందులు ఎక్కించుకోవడానికి సూదులు, సిరంజిలు, లేదా ఇతర సామాగ్రి పంచుకుంటూ ఉంటే |
| | PrEP యొక్క దుష్ప్రభావాలు | ఇతర మత్తుమందుల లాగా PrEP, స్వల్ప మరియు తాత్కాలిక దుష్ప్రభావాలను కలిగి ఉండవచ్చు. |
| | | సామాన్యమైన దుష్ప్రభావాలు:<br>• అతిసార, కడుపులో వికారం లేదా తలనొప్పి – ఈ లక్షణాలు కొన్ని వారాల్లో వెళ్ళిపోతాయి.<br>• మాత్రను ఆహారంతో పాటు లేదా నిద్రించే సమయములో తీసుకోవడం ద్వారా నివారించవచ్చు |

| | |
|---|---|
| | తక్కువ సామాన్య దుష్ప్రభావాలు, తిరిగి వెనక్కి వెళ్ళే వాటిలో ఇవి ఉంటాయి:<br>• కిడ్నీ పనితనం తగ్గిపోవడం – మీ ప్రదాతతో ఫాలో–అప్ సందర్శనలలో కిడ్నీ పనితీరును పర్యవేక్షణ చేయించుకోవడం ముఖ్యం.<br>• ఎముకల సాంద్రత తగ్గిపోవడం – చాలా అరుదైన ఉదంతాలలో PrEP, ఎముక ఖనిజలవణ సాంద్రత (ఎముక బలం) ను తగ్గించవచ్చు. |
| | తీసుకోవడం ఆపివేసినప్పుడు ఈ లక్షణాలు తిరిగి మామూలు స్థితికి చేరుకుంటాయి. |
| | PrEP తీసుకోవడం నుండి మీకు ఏవైనా దుష్ప్రభావాలు ఉన్నట్లుగా అనిపిస్తే, దయచేసి వెంటనే మీ డాక్టరు గారిని సంప్రదించండి. |
| PrEP యొక్క సిఫార్సు చేయబడే మోతాదు | దయచేసి మీ డాక్టరు గారిని సంప్రదించండి. |
| | అర్హత గల ఒక డాక్టరు మీ కోసం ఒక సముచితమైన మోతాదును సిఫార్సు చేస్తారు |
| PrEP తీసుకోవడం ఆపివేయుట | ని ఆపివేయడం లేదా తిరిగి మొదలుపెట్టడం చేయడానికి ముందు మీ డాక్టరు గారితో మాట్లాడండి. మీరు హెచ్ఐవి యొక్క ముప్పులో ఉన్నంత కాలమూ మీరు PrEP తీసుకోవడం కొనసాగించాలి. |
| | హెచ్ఐవి కి గురి అయిన తర్వాత 28 రోజుల పాటు PrEP తీసుకోవడం కొనసాగించాలి. |
| PrEP కేవలం హెచ్ఐవి ని నిరోధించడానికి మాత్రమే పనిచేస్తుందా, లేక అది సుఖవ్యాధుల కొరకు కూడా పనిచేస్తుందా? | PrEP కేవలం హెచ్ఐవి నివారణకు మాత్రమే సమర్థవంతంగా ఉంటుంది. |
| | PrEP అనేది సిఫిలిస్, గనేరియా, హెపటైటిస్–బి, హెపటైటిస్–సి లేదా క్లమీడియా వంటి సుఖవ్యాధి ఇన్ఫెక్షన్లు/సుఖవ్యాధులపై రక్షణ ఇవ్వజాలదు. |
| | క్రమం తప్పకుండా కండోములను వాడటమే సుఖవ్యాధులపై రక్షణకు అత్యుత్తమమైన మార్గము. |
| నేను PrEP పై ఉన్నప్పుడు కండోమ్ వాడవలసిన అవసరం ఉందా? | ఔను. మీరు గర్భవతి కావాలని ప్రయత్నిస్తూ ఉంటే తప్ప, హెచ్ఐవి మరియు సుఖవ్యాధులపై PrEP తో పాటుగా అదనపు రక్షణకై మీరు కండోమ్ వాడాల్సిందిగా గట్టిగా సలహా ఇవ్వబడుతుంది. |
| నేను PrEP పై ఉన్నాను. అయినా నేను క్రమం తప్పకుండా హెచ్ఐవి కొరకు పరీక్ష చేయించుకోవాల్సిందేనా? | ఔను! ప్రతిరోజూ మాత్రను తీసుకున్నప్పుడు హెచ్ఐవి నుండి మాత్రమే PrEP రక్షణను అందిస్తుంది. |
| | ఇది హెచ్ఐవి తో స్పర్శించడం యొక్క కొంత ముప్పును వదిలేస్తుంది, కాబట్టి PrEP పై ఉన్నప్పుడు ప్రతీ 3 నెలలకు ఒకసారి హెచ్ఐవి పరీక్ష చేయించుకోవడం ముఖ్యం. |
| | ఒకవేళ మీరు PrEP తీసుకుంటూ ఉండగా హెచ్ఐవి పాజిటివ్ అయితే, మీ డాక్టరు గారి సహాయముతో మీరు సాధ్యమైనంత త్వరగా హెచ్ఐవి కొరకు చికిత్స తీసుకోవడం ప్రారంభించాల్సి ఉంటుంది. |

| | | |
|---|---|---|
| | PrEP మరియు PEP మధ్యగల వ్యత్యాసము ఏమిటి? | హెచ్ఐవి నెగటివ్ వ్యక్తులు తమకు హెచ్ఐవి రాకుండా నిరోధించుకోవడానికి ప్రతిరోజూ PrEP (ప్రీ-ఎక్స్ పోజర్ ప్రొఫైలాక్సిస్) తీసుకోవాలి. |
| | | PEP (పోస్ట్-ఎక్స్ పోజర్ ప్రొఫైలాక్సిస్) అనేది, హెచ్ఐవి కి గురి అయి ఉండగల వ్యక్తులు ఇన్ఫెక్షన్ పొందకుండా ఆపడానికి తీసుకోవడం కోసం. |
| | | PEP అనేది అత్యవసర పరిస్థితుల కోసం మరియు సాధ్యతగా హెచ్ఐవి సోకిన 3 రోజుల లోపున దీనిని తీసుకోవాల్సి ఉంటుంది. |
| PrEP ప్రాప్యత | నేను PrEP పై మొదలుపెట్టడం ఎలా? | అర్హత పొందిన ఒక నిపుణులైన డాక్టరు యొక్క పర్యవేక్షణ క్రింద మాత్రమే PrEP ని తీసుకోవాల్సి ఉంటుంది. |
| | | మీరు PrEP కొరకు అర్హులేమో మీ డాక్టరు గారు నిర్ణయిస్తారు మరియు మీకు ఒక ప్రిస్క్రిప్షన్ జారీ చేస్తారు. |
| | నేను ఎక్కడ PrEP పొందవచ్చు? | అర్హులైన ఒక డాక్టరు నుండి మీరు PrEP కొరకు చెల్లుబాటయ్యే ఒక ప్రిస్క్రిప్షన్ పొందగానే, ఒక ఔషధశాల నుండి PrEP కొనడానికి మీకు అర్హత ఉంటుంది. |
| | | మీరు ఆన్‌లైన్ కూడా PrEP కొనవచ్చు. |
| | | PrEP కొరకు ఇక్కడ రిజిస్టర్ చేసుకోండి (https://prep.yes4me.net/). |
| | సేఫ్ జిందగీ (Yes4Me) నుండి నేను PrEP ని ఎలా ప్రాప్యత చేసుకోవచ్చు? | PrEP తీసుకోవడం మొదలుపెట్టడానికి మీకు డాక్టరు గారి ప్రిస్క్రిప్షన్ అవసరం అవుతుంది. |
| | | PrEP ప్రిస్క్రిప్షన్ కొరకు ఒక డాక్టరు గారిని సంప్రదించడానికి సేఫ్ జిందగీ (Yes4Me) మీకు సహాయపడగలదు. |
| | | https://prep.yes4me.net/ |
| | | అన్ని సలహా సంప్రదింపులూ వర్చువల్ మరియు ఉచితం |
| కట్టుబడి ఉండుట | నేను ప్రతిరోజూ PrEP తీసుకోవాల్సిన అవసరం ఉంటుందా? | ఔను. ముప్పుకారక అంశాలపై ఆధారపడి మీ డాక్టరు గారు మీకు ఆపమని చెప్పేవరకూ రోజుకు ఒకసారి ఒక మాత్ర వంతున తీసుకోవాలి. |
| | నేను ఎంతకాలం PrEP పై ఉండాలి? | మీరు గనక హెచ్ఐవి యొక్క ముప్పులో కొనసాగుతూ ఉంటే మీరు PrEP తీసుకోవడం కొనసాగిస్తూ ఉండాలి. |
| | | ఒకవేళ మీ హెచ్ఐవి ముప్పు గనక మారినట్లయితే, PrEP ఆపివేయడం గురించి మాట్లాడడానికి మీరు మీ డాక్టరు గారిని సంప్రదించాలి. |
| | సెక్స్ కు ఎన్ని రోజుల ముందు నేను PrEP తీసుకోవాల్సి ఉంటుంది? | గుద శృంగారం కొరకు రక్షణ ఇవ్వడానికి మీ శరీరములో తగినంతగా మందులు ఉండడానికి ముందు ప్రతిరోజూ PrEP ని 7 రోజుల పాటు తీసుకోవాల్సి ఉంటుంది. |
| | | యోని శృంగారం మరియు ఇంజెక్షన్ మత్తుమందు వాడకముపై రక్షణ ఇవ్వడానికి ప్రతిరోజూ 21 రోజుల పాటు PrEP తీసుకోవాల్సి ఉంటుంది. |
| | | అంతే కాకుండా, గురి అయిన తర్వాత 28 రోజుల పాటు PrEP తీసుకోవడం కొనసాగించాలి. |


| | | |
|---|---|---|
| ప్రత్యేకంగా పరిగణించాల్సిన అంశాలు | ప్రతిరోజూ నేను సెక్స్ చేయనప్పటికీ కూడా నేను ప్రతిరోజూ PrEP తీసుకోవాల్సి ఉంటుందా? | ఔను. ప్రతిరోజూ మీరు సెక్స్ చేయనప్పటికీ కూడా మీరు ప్రతిరోజూ PrEP తీసుకోవాల్సి ఉంటుంది. |
| | | ముప్పుకు గురి అయిన తర్వాత కనీసం 28 రోజుల వరకూ తీసుకోవాలి |
| | ఒకవేళ నేను ఒక PrEP మోతాదును తప్పించుకున్నట్లయితే ఏమి జరుగుతుంది? | ఒకవేళ ఒక మోతాదు తప్పినట్లయితే, మీకు జ్ఞాపకం వచ్చినప్పుడు PrEP ని తీసుకోవాలి. |
| | | ఒకవేళ పొరపాటున రెండు మోతాదులను తీసుకున్నట్లయితే మరేమీ పరవాలేదు, తర్వాతి సారి మాత్రం ఒకే మాత్ర వేసుకోండి. |
| | హెచ్ఐవి తో జీవిస్తున్న వ్యక్తులు PrEP తీసుకోవచ్చునా? | లేదు. హెచ్ఐవి తో జీవిస్తున్న వ్యక్తులకు PrEP సమర్థవంతంగా ఉండదు. |
| | | ఒకవేళ PrEP వాడుతున్న ఒక వ్యక్తి పాజిటివ్ గా పైద్యనిర్ధారణ చేయబడితే, వెంటనే హెచ్ఐవి కొరకు చికిత్సను ప్రారంభించాల్సి ఉంటుంది. |
| | PrEP తీసుకుంటూ ఉన్నప్పుడు నేను మత్తుమందుల వాడకం మరియు మద్యం త్రాగడం చేయవచ్చునా? | ఔను, PrEP తీసుకుంటూ ఉన్నప్పుడు నేను మత్తుమందుల వాడకం మరియు మద్యం త్రాగడం సురక్షితమే. |
| | గర్భముతో ఉన్నప్పుడు మరియు తల్లిపాలు ఇస్తున్నప్పుడు PrEP సురక్షితమా? | గర్భముతో ఉన్నప్పుడు మరియు తల్లిపాలు ఇస్తున్న మహిళలు తీసుకోవడానికి PrEP సురక్షితంగా ఉంటుంది. |
| | | గర్భముతో ఉన్నప్పుడు లేదా తల్లిపాలు ఇస్తున్నప్పుడు PrEP ని మొదలు పెట్టవచ్చు లేదా కొనసాగించవచ్చు. |
| | ఒకవేళ నేను గనక గర్భనిరోధక మాత్రలు PrEP తీసుకుంటూ తీసుకోవచ్చునా? ఉంటే నేను | ఔను, గర్భనిరోధక మాత్రలు మరియు PrEP కలిపి తీసుకోవడం సురక్షితం |
| | ఒకవేళ నేను హార్మోనులను తీసుకుంటూ ఉంటే నేను PrEP తీసుకోవచ్చునా? | ఔను. ఒకవేళ మీరు లింగ నిర్ధారణ చేయు హార్మోలను తీసుకుంటూ ఉంటే PrEP పై ఉండడం సురక్షితం. |
| | ఒకవేళ నేను యాంటీ–డిప్రెసెంట్లపై ఉంటే నేను PrEP తీసుకోవచ్చునా? | ఔను, మీరు PrEP మరియు యాంటీ–డిప్రెసెంట్లను సురక్షితంగా కలుపుకోవచ్చు. |

## సేఫ్ జిందగీ (Yes4Me) పై PrEP గురించి:

| | | |
|---|---|---|
| సేఫ్ జిందగీ (Yes4Me) గురించి | సేఫ్ జిందగి (Yes4Me) ఎందుకు | సేఫ్ జిందగి (Yes4Me) వద్ద, మీ PrEP ప్రయాణ కాలమంతటా మేము మీకు మద్దతు ఇవ్వాలనుకుంటున్నాము. |
| | | మా వేదిక ద్వారా, శిక్షణ పొందిన ఆన్‌లైన్ కౌన్సెలర్లతో అనుసంధానం చేసుకోండి, మీ సందేహాలు మరియు ప్రశ్నలకు జవాబులు పొందండి మరియు ఆన్‌లైన్ డాక్టర్ అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోండి.<br><br>PrEP ప్రిస్క్రిప్షన్ గురించి మారుమూల నుంచే మాట్లాడండి లేదా మీకు నచ్చిన డాక్టరుతో ముఖాముఖీగా అపాయింట్‌మెంట్ కొరకు మా డేటాబేస్ ని బ్రౌజ్ చేయండి. |

## సేఫ్ జిందగీ **(Yes4Me)** పై **PrEP** గురించి:

| | |
|---|---|
| | మా డేటాబేస్ లోని డాక్టర్లు తీర్పు-యేతరమైన సమగ్రమైన PrEP అందించడానికి తగిన శిక్షణ పొంది ఉంటారు. |
| | మీరు ప్రిస్కృప్షన్ తీసుకున్న తర్వాత, మేము మా ఆన్‌లైన్ ఔషధశాల ద్వారా మీ ఇంటి ముంగిటికి PrEP డెలివరీ చేస్తాము లేదా మీకు నచ్చిన చోటులో స్థానికంగా మీరు PrEP ని తీసుకోవచ్చు. |
| PrEP ప్రారంభించే ప్రక్రియ | ఒక PrEP ప్రిస్కృప్షన్ పొందే ముందుగా, మీ వర్చువల్ కౌన్సెలర్ మీకు ప్రక్రియను తెలియజేస్తారు. |
| | PrEP మొదలుపెట్టడానికి ముందు డాక్టరు గారి సలహా ప్రకారము మీ టెస్టులను పొందడానికి గాను వారు ఒక అపాయింట్‌మెంట్ తీసుకుంటారు. |
| | చేయబడే తప్పనిసరియైన టెస్టులు హెచ్ఐవి, హెపటైటిస్, సిఫిలిస్, మరియు క్రియేటినైన్. |
| | ఒకసారి మీ రిపోర్టులు వచ్చి, ఒకవేళ మీకు గనక హెచ్ఐవి నెగటివ్ వచ్చియున్నట్లయితే, PrEP మందులను ఇవ్వడం ప్రారంభించడానికి గాను వర్చువల్ కౌన్సెలర్ ఒక ఆన్‌లైన్ అపాయింట్‌మెంట్ తీసుకుంటారు. |
| | సమ్మతి ఇచ్చిన తర్వాత మీరు ప్రిస్కృప్షన్ అందుకుంటారు. దానిని ఔషధశాలకు పంపించడంలో వర్చువల్ కౌన్సెలర్ సహాయపడతారు మరియు మీరు డబ్బు చెల్లించిన తర్వాత ఔషధాలు కొరియర్ చేయబడతాయి. |
| | సేఫ్ జిందగీ వేదికపై టెస్టులు మరియు మందులు అన్నీ చాలా ఎక్కువ రాయితీ ఇవ్వబడిన ఖరీదు (>50%)తో ఉంటాయి. |



# నేను PrEP ఎలా తీసుకోవాలి?

మీరు సూచించిన విధంగా ప్రతిరోజు PrEP తీసుకోవాలి

PrEP తో సక్రమంగా ఉండటం వలన మీరు HIV నుండి తక్కువ రక్షణ పొందుతారు

**ప్రతిరోజు మీ PrEP తీసుకోవడం గుర్తుంచుకోండి**

- మోతాదు పెట్టెలు
- అలారాలు
- అప్లికేషన్స్
- మీ దినచర్యలో స్లాట్ చేయండి

# PrEP అంటే ఏమిటి

PrEP అంటే ప్రీ-ఎక్స్పోజర్ ప్రొఫిలాక్సిస్.

HIV ని నివారించడానికి ప్రతిరోజు తీసుకునే మాత్ర.

క్రమం తప్పకుండా తీసుకుంటే, PrEP 90% HIV వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది.

**Telangana State Office:** House no - 3-6-313 (1st floor)
Basheerbagh, Hyderabad - 500 029

**ఢిల్లీ ఆఫీస్: C-11** (2వ ఫ్లోర్), గ్రీన్ పార్క్ ఎక్స్ టెన్షన్, న్యూ ఢిల్లీ – 110016
ఫోన్ – 0114 1750 180 I ఆన్‌లైన్ ఉనికి:https://linktr.ee/programACCELERATE

Helpline number: 7397313873 and help@yrgcare.org
For any queries and service request, give a missed call on 9700710071